రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ప్రతి పోలీస్‌స్టేషన్‌లో జిమ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**-బొర్రలు ఉన్న పోలీస్‌లకు ప్రమోషన్లు ఇవ్వొద్దు: మంత్రి మల్లారెడ్డి**
**-పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజన్‌కుమార్, సీపీ చౌహాన్**


పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు మహ్మద్ మహమూద్ అలీ, మల్లారెడ్డి, డీజీపీ అంజన్‌కుమార్ తదితరులు.


పోచారంలో పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన అనంతరం మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1, (ప్రభాతవార్త):**
ప్రతి పోలీస్‌స్టేషన్‌లో జిమ్‌లు ఏర్పాటు చేయాలని బొర్రలు ( బొజ్జలు ) ఉన్న పోలీస్‌లకు ప్రమోషన్‌లు ఇవ్వొద్దని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ప్రతి పోలీస్ హ్యాండ్‌సమ్‌గా ఉండాల ని వారిని చూస్తేనే దొంగలు హడలు పోయేవిధంగా ఉండాలని మంత్రి అన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో జిమ్ సెంటర్లు ఏర్పాటు చేసి పోలీసులు శారీరక వ్యాయమాలు చేయాలని అన్నారు. పోచారం మున్సి పల్ యంనంపేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన పోచారం ఐటీ కారిడర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ, డీజీపీ అంజన్‌కుమార్, రాచకొండ సీపీ డీఎస్. చౌహాన్ తో కలిసి మంత్రి మల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ఐటీ కంపెనీలు అమెరికా తర్వాత హైదరాబాద్‌లో ఉన్నాయని దీనికి మంత్రి కేటీఆర్ కృషి ఎంతో ఉందని అన్నారు. అమెరికా, సింగపూర్, లండన్ తర్వాత పోలీస్ కమాండ్ కంట్రో ల్ సెంటర్ హైదరాబాద్‌లో ఉందని అన్నారు. దేశంలో శాంతి భద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని దీనికి సీఎం కేసీఆర్ కృషి పట్టుదల ఉందని అన్నారు. దేశంలోని ఆయా రాష్ట్రాల్లోని పోలీస్‌స్టేషన్‌లు పాత భవనాలుగా ఉన్నాయని ఒక్క తెలంగాణలో పోలీస్‌స్టేషన్‌లు ఆధునీ కరణతో అన్ని హంగులతో ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోలీస్ టెక్నాలజీని అందిపుచ్చుకుని నేరాల అదుపు చేస్తున్నాయని అన్నారు. ఎక్కడ ఏమి జరిగిన నిముషాల్లో నేరస్తులు పట్టుకుంటున్నారని పోలీ స్ పనితీరును ప్రశంసిచ్చారు. మంత్రి కేటీఆర్ ఇటీవల విదేశీ పర్యటన చేసి 36 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాడని దీంతో 42 వేల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ పరిధిలో వందకు వందశాతం అన్ని వార్డులు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే అభి వృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. సమాజప్రగతికి, పౌరుల భద్రతకు పోలీస్ వ్యవస్థ పటిష్టత ఎంతో ముఖ్యమని అన్నారు. సమావేశంలో మంత్రి పలువురికి మెమెంటోలు అందజేశారు. అంతకుముందు పోలీస్‌స్టేషన్ శిలాఫలకం ఆవిష్కరించిన అనంతరం మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు బోయపల్లి కొండల్ రెడ్డి, ఎం. పావని, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, రాచకొండ జాయింట్ కమిషనర్ వి. సత్యనారాయణ, డీసీపీ ఆర్. గిరిధర్, ఏసీపీ పి. నర్సింహ రెడ్డి, ఎస్‌హెచ్‌వోలు వి. అశోక్ రెడ్డి, మహేం దర్ రెడ్డిలు, మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు సిహెచ్. రాజశేఖర్, బి. వెంకటేశ్ గౌడ్, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు సామల బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు



**శంకర్‌పల్లి, జూన్ 1 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుంచి శంకర్‌పల్లి మీదుగా మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని శంకర్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఒక బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తుండగా గురువారం నాడు బిడిఎల్ క్రాస్ రోడ్డు వద్ద శంకర్‌పల్లి పోలీసులు తనిఖీ చేస్తూ గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించి ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి నుంచి రెండు కిలోల బరువు ఉన్న 114 ప్యాకెట్లలో ఉన్న గంజాయి, మూడు ఫోన్లు, బొలొరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. సైద్ ఖాన్ (41), మహ్మద్ ఆదిల్ (21)ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- మంత్రి సబితాఇంద్రారెడ్డి - జిల్లెలగూడలో నియోజకవర్గ స్థాయి దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం**


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి


హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

**రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, జూన్ 1, (ప్రభాతవార్త) :**
నియోజకవర్గంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మంత్రి సబితాఇంద్రారెడ్డి సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని జిల్లెల గూడ ఎస్‌వైఆర్ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ... దశాబ్ది ఉత్సవాలలో నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని, అందరూ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వం సూచించిన క్యాలెండర్ ప్రకారం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రాణాలు ఫణంగా పెట్టి రాష్ట్రం సాధించి అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత సాధించిన ప్రగతిని పల్లె పల్లెన ప్రజలకు వివరిస్తూ ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పండుగ వాతావరణంలో ఉత్సవాలు 20 రోజుల పాటు నిర్వహించాలని, తెలంగాణ ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలిసేలా వెలుగెత్తి చాటాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కనీవినీ ఎరుగని రీతిలో కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని ఒక్కో రంగంలో సాధించిన ప్రగతిని గ్రామగ్రామన ప్రజలకు వివరించి చెప్పాలని మంత్రి తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలోనే ఎన్నో అద్భుతాలు సృష్టించింది. సంక్షేమంలో అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదిగింది. తెలంగాణలో హనుమంతుడి గుడి లేని ఊరు ఉండదు... కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు ఉండదు అన్నారు. ఉత్సవాల్లో పట్టాలు, గొర్రెల పంపిణీ, న్యూట్రిషన్ కిట్లు, హరిత హారం ప్రారంభంతో పాటుగా కుల వృత్తుల వారికి లక్ష రూపాయలు అందించే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. రాష్ట్రం రాక ముందు, వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని మరొక్కసారి ప్రజలకు గుర్తు చేస్తూ వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా కోసం జరుగుతున్న కృషిని, మన ఊరు మన బడి కింద పాఠశాలల్లో వచ్చిన మార్పును నాడు–నేడు ఫోటలతో ప్రదర్శించాలి. వివిధ చోట్ల వచ్చిన ప్రభుత్వ డిగ్రీ, ఇతర కళాశాలలు, గురుకుల, సంక్షేమ ఇతర పాఠశాలల వివరాలు తెలియజేయాలి. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిద్ధంగా ఉన్న మన ఊరు మన బడి పాఠశాలల ప్రారంభోత్సవాలు, రాష్ట్ర వ్యాప్తంగా 10వేల గ్రంథాలయాలు, 1600 డిజిటల్ క్లాస్ రూములను ప్రారంభిస్తున్నామన్నారు. జూన్ 20 నాడు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డ్రెస్సులు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. కాళేశ్వరం లాగే పాలమూరు రంగారెడ్డిని కూడా పూర్తి చేసి ఈ ప్రాంతానికి తాగు, నీరు తీసుకురావాటానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. చెరువుల దినోత్సవం నాడు నియోజకవర్గంలోని అన్ని చెరువుల వద్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలి. ఒక్కో గ్రామానికి అందుతున్న రైతు బంధు, రైతు భీమా వివిధ రకాల పెన్షన్లు, షాదిముబారక్, కళ్యాణ లక్ష్మీ చెరువుల్లో వదిలిన చేప పిల్లలు, గొర్రెల పంపిణీ అన్ని రకాల వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కింద మంజూరైన వివరాలతో పాటు అన్ని రకాల అభివృద్ధి నిధుల వివరాలు తెలిసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# గుడి..బడిపై రాజకీయ రాబంధులు!

## -పోటీమహారాజ్ ఆస్తులపై కన్ను


అప్పట్లో స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణ రావు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
గుడి, బడుల ఆస్తులపై రాజకీయ రాబంధులు కన్నేశాయి. కోట్ల రూపాయల విలువైన ఆస్తులపై అజమాయిషీ ఛలాయించాలని కుట్రలు పన్నుతున్నాయి. వాటి ద్వారా కాసులు రాల్చుకోవాలని పన్నాగం పన్నాయి. తాండూరు నడిబొడ్డున విలువైన పోట్లీ మహారాజ్ గుడి ఆస్తులను కొల్లగొట్టేందుకు తాజాగా రాజకీయ నేతలు పథకం రూపొందించినట్లు సమాచారం. ఈ ఆలయ స్థలంలో 30 ఏండ్లుగా ఓ స్కూలు, 40 దుకాణాల సముదాయం నిర్మించారు. అయితే, వాటి అద్దెలు మాత్రం నామ మాత్రపుగా వసూలు చేస్తున్నారు. అద్దెల ద్వారా ఎండోమెంట్ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. దుకాణదారులు దశాబ్దాలుగా లీజు, సబ్‌లీజుల ద్వారా తక్కువ అద్దె చెల్లిస్తున్నారు. సబ్‌లీజులకు ఇచ్చి వేలకు వేల రెంట్ వసూలు చేస్తున్న దుకాణదారులు ఎండోమెంట్‌కు నామమాత్రంగా అద్దె చెల్లిస్తున్నారు. అద్దెలు పెంచాలన్న ప్రతిపాదనలు చాలాకాలంగా ఉన్నా ఏనాడు అమలు కావడం లేదు. ఆలయ కంపౌండ్‌లో 1989 నుంచి ఓ స్కూలు కొనసాగుతోంది. 17 ఏండ్ల క్రితం అదే స్థలాన్ని మరో స్కూలుకు అద్దెకు ఇచ్చారు. అప్పట్లో ఎండోమెంట్ అధికారులు, ఆలయ కమిటీ సూచన మేరకు 42 లక్షల రూపాయల వెచ్చించిన స్కూలు యాజమాన్యం గదుల నిర్మాణం చేపట్టింది. అడ్వాన్సుగా డబ్బులు చెల్లించినందున ప్రతినెలా 17 వేల రూపాయల అద్దె నిర్ణయించారు. నెలనెలా అద్దెలో కోత విధించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో పాలకవర్గాలు మారాయి. ఇటీవల కొత్త పాలక వర్గం ఏర్పాటు చేశారు. ఇక అప్పటి నుంచి పోట్లీమహారాజ్ ఆస్తులకు కొత్త చిక్కులు వచ్చాయి. పాలకవర్గాన్ని తెరవెనక ఉంటూ నడిపించే కొన్ని శక్తులు ఆలయ ఆస్తులపై కన్నేశాయి. స్కూలులో రెండు గదులను స్వాధీనం చేసుకుని టీఆర్ఎస్ రంగు పూశారు. తమకు ఆ గదులను ఆఫీసుగా మార్చుకుంటామని దబాయింపులకు దిగారు. ఇటీవల స్కూలు యాజమాన్యాన్ని పిలిపించి తమను భాగస్వాములుగా చేర్చుకోవాలని ఒత్తిడి పెంచారు. చైర్మన్‌కు తెలియకుండా కొన్ని శక్తులు ఈ తతంగానికి పాల్పడినట్లు తెలిసింది. పార్ట్‌నర్‌షిప్ ఇచ్చేందుకు యాజమాన్యం ససేమిరా అనడంతో స్కూలు అద్దెలు పెంచాలని ఒత్తిడి పెంచారు. చిలికిచిలికి గాలివానలా మారిన వ్యవహారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వరకూ వెళ్లింది. స్కూలు రెంట్ వ్యవహారం గత కొద్ది సంవత్సరాలుగా ట్రిబ్యునల్‌లో ఉంది. అక్కడి నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాత తాము అద్దె పెంచేందుకు సిద్ధమని యాజమాన్యం స్పష్టం చేస్తోంది. ఇలా ఉండగా కొన్ని శక్తులు తాండూరులో విలువైన ఆస్తులపై కన్నేయడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయులలో చాలామంది ఈ వ్యవహారాన్ని తప్పు పడుతున్నా రహస్య శక్తులు మాత్రం ఆస్తుల ద్వారా సొమ్ము చేసుకోవాలనే ప్రయత్నాలను విరమించడం లేదని సమాచారం.

**బీజేపీ ఆందోళన**
పోట్లీ మహారాజ్ ఆస్తులపై దుష్టశక్తుల నీడ కూడా పడనీయమని బీజేపీ హెచ్చరికలు జారీ చేసింది. పట్టణ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సీనియర్ నేతలు నేతృత్వంలో బీజేపీ బృందం గురువారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించింది. అందులో ఉన్న ప్రైవేటు స్కూలు గదులకు బీఆర్ఎస్ రంగు పూయడాన్ని తప్పు పట్టారు. ఇలాంటి పనికిమాలిన పనుల వల్ల ఎమ్మెల్యేకు చెడ్డపేరు వస్తుందని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. స్కూలు యాజమాన్యంపై ఒత్తిళ్లు మానుకోవాలని హెచ్చరించారు. తాండూరులో కొంతమంది వ్యక్తులు పగటి పూట బయట కనిపించరని, చీకట్లోనే వ్యావహరచన చేస్తున్నారని మండిపడ్డారు. వారి పేర్లను త్వరలో బయటపెడతామని స్పష్టం చేశారు.

**ఈవో వివరణ**
స్కూలు రెంట్ పెంపు విషయం ట్రిబ్యునల్‌లో ఉందని ఎండోమెంట్ ఈవో నరేందర్ తెలిపారు. కానీ స్కూలు యాజమాన్యంతో పార్ట్‌నర్‌షిప్ గురించి ఎవరు మాట్లాడారో తమకు తెలియదన్నారు. తాను ఇటీవలే బాధ్యతలు చేపట్టానని వివరణ ఇచ్చారు. ఆలయ ఆస్తులను కాపాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. దుకాణాల అద్దె త్వరలో పెంచుతామని తెలిపారు.


ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు

## శ్రీరాములగుట్ట ఆలయంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

**-కనుల పండుగగా జరిగిన శ్రీసీతారాముల కల్యాణోత్సవం**
**-నియోజకవర్గ నాయకులు, భక్తజనం**


లక్ష్మాపూర్ శ్రీరాములగుట్ట ఆలయంలో జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం, పాల్గొన్న భక్తజనం


శ్రీసీతారాముల కల్యాణోత్సవం తరువాత శ్రీస్వామి వారి ఊరేగింపు నిర్వహించిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 1, ప్రభాతవార్త**
లక్ష్మాపూర్ గ్రామ సమీపంలో ఉన్న శ్రీరాములగుట్ట ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగ జరిగింది. అదే విధంగ శ్రీగణపతి, శివుడు, నందీశ్వరుడు, శ్రీహనుమాన్ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత శ్రీసీతారాముల విగ్రహాల యంత్ర, శిఖర ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ శ్రీరాములగుట్ట ఆలయంలో విగ్రహాల, యంత్ర, శిఖర ప్రతిష్టల సందర్భ:గ మూడు రోజుల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ విగ్రహాల ప్రతిష్ట ముగింపు రోజున భారీ సంఖ్యలో భక్త జనం పాల్గొని శ్రీస్వాముల వారిని దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, నాయకులు తీన్మార్ మల్లన్న, మూడు చింతలపల్లి ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, ఎంపిటిసి పి.నాగరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం

**మాడ్గుల జూన్1,ప్రభాతవార్త :** మాడ్గుల మండలంలోని గత కొన్నాళ్లుగా ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతునే ఉంది. నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట అంజయ్య, కట్ట యాదయ్య,పోచేయలకు చెందిన ఆరు ఎద్దులు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలోని 11 కెవి తొలగించి మిగతా సగం వైరుని ఉంచడంతో ఇటీవల గాలి వానలకు స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో వాటికి సరఫరా బంద్ చేయకపోవడంతో మేతకు వెళ్లిన పశువులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో ఆగ్రహించిన రైతులు ట్రాన్స్‌కో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాలతి కృష్ణారెడ్డిలు స్పందించి కల్వకుర్తి శాసనసభ్యులు జైపాల్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడి ఎద్దుకు 40వేలు ఇప్పిస్తానంటే రైతులు శాంతించారు. అనంతరం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సంఘటన స్థలానికొ చేరుకొని రైతులని పరామర్శించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున రావలసిన పరిహారాన్ని ఇప్పిస్తానని హామి ఇచ్చారు. చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, రైతులకు 5వేల చొప్పున రైతులకు అందజేశారు.



# నేడు జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**-ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం**
**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి మల్లారెడ్డి**
**-జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు జరపాలి : కలెక్టర్ అమోయ్‌కుమార్**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 1, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్2), దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద వేడుకలు ఘనంగ నిర్వహించటానికి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్దం చేసింది. కలెక్టరేట్ భవనాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. శుక్రవారం ఉదయం (2న) తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రారంభించనున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి 22వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగ కొనసాగించనున్నారు. జిల్లా వ్యాప్తంగ కలెక్టరేట్‌తో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లోనూ తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగ నిర్వహించటానికి, గ్రామపంచాయతీ, మండల కార్యాలయాలు, జిల్లా కార్యాలయాలు, జడ్పీ, పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవాలను అంగరంగ వైభవంగ నిర్వహించటానికి అధికార యంత్రాంగం సర్వం సిద్దం చేసింది. దీనికి సంబంధించి గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంబంధిత అధికారులతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ నిర్వహించటానికి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8.20గంటలకు జిల్లాలోని కీసర చౌరస్తా వద్ద అమరవీరుల స్మారక చిహ్నం వద్ద అమరులకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి శ్రద్దాంజలి ఘటించటం జరుగుతుందని అన్నారు. ఆ తరువాత ఉదయం 9గంటలకు శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలో పరిధిలో ఉన్న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి ఆవిష్కరిస్తారని కలెక్టర్ అమోయ్‌కుమార్ వివరించారు. అనంతరం పోలీసుల నుంచి మంత్రి గౌరవవందనాన్ని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆ తరువాత అవార్డులను ప్రధానం చేస్తారని, ఆ తరువాత వందన సమర్పన కార్యక్రమంతో వేడుకలు ముగియనున్నట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. అదే విధంగ జిల్లా వ్యాప్తంగ జూన్ 2నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగ నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలు 21రోజుల పాటు నిర్వహించనున్నందున వీటిలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, రోజు వారీగ కార్యక్రమాలు విజయవంతంగ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసే విధంగ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రసార, మాధ్యమాల ద్వారా విస్తృతంగ ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్‌ఓ లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, డిఆర్‌డిఓ పద్మజారాణితో పాటు జిల్లా అధికారులు, డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించి ఈ ఉత్సవాల వేడుకలను ఘనంగ నిర్వహించటానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఈ సమావేశంలో కీసర ఆర్డీఓ రవి, జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత ..కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకల నిర్వాహణ కోసం చేసిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆయనతో పాటు డిఆర్‌ఓ లింగ్యానాయక్, ఎఓ వెంకటేశ్వర్లు, పేట్‌బషీరాబాద్ ఏసిపి రామలింగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి విగ్రహప్రతిష్టాపన ఆహ్వానం


మంత్రి మల్లారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ ధర్మకర్తలు, నాయకులు

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో ఈనెల 5 నుంచి 8 వరకు జరిగే విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని ఆహ్వానించారు. గురువారం ఎదులాబాద్ మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మండల బీఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు కంట్లం శివకుమార్, ఓంప్రకాష్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్‌లు బోయిన్‌పల్లిలోని మంత్రి నివాసానికి వెళ్లి పత్రికను అందజేశారు. ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబసమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో యంత్ర ప్రతిష్టా శ్రీభ్రమరాంబికా, గణపతి, సుబ్రమణ్య, శ్రీచక్ర, శ్రీవీరభద్ర, సింహావాహన, శ్రీజ్ఞానసరస్వతీ, శ్రీఅంజనేయ, నవగ్రహ, జీపధ్వజస్తంభ బలిపీఠ శిఖర ప్రతిష్టామహోత్సవాలు జరుగుతాయని 8న భ్రమరాంబమల్లికార్జున స్వామి కళ్యాణ నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలకు మంత్రిని ఆహ్వానించగా ఆయన తప్పకుండా హాజరవుతానని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.

## కేపీఆర్ఐటీ విద్యార్థులకు ఐఐఐలో ప్రవేశం

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:**
పట్టుదల, కృషితో పనిచేస్తే తప్పకుండా ఫలితం ఉంటుందని కేపీఆర్ఐటీ ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వర్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు ప్రముఖ సంస్థ ఐఐఐలో ప్రవేశం లభించింది. సీఎస్ఈ చివరి సంవత్సరం చదువుతున్న డి.దీరజ్‌కుమార్, అనంత అభిజీత్‌లకు ఐఐఐ సంస్థలో సీటు రాగా యాజమాన్యం ఇరువురిని అభినందించింది. ఈమేరకు గురువారం ప్రిన్సిపల్ ఈశ్వర్ ఇద్దరు విద్యార్థులను అభినందించి ఎంపిక పత్రాలను అందజేశారు. అధ్యాపకుల ప్రోత్సాహం, కార్పొరేట్ రిలేషన్ డైరక్టర్ కిరణ్ కుంచమ్ సహకారం, విద్యార్థుల కృషితోనే ఐఐఐలో స్థానం లభించిందని పేర్కొన్నారు. కేపీఆర్ఐటీలో విద్యార్థులకు మెరుగైన విద్యాభోధనతో పాటు ప్రముఖ ఎంఎన్‌సీలలో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.


ఘట్‌కేసర్‌లో బుధవారం రాత్రి జరిగిన మహనీయుల జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించిన ప్రజాగాయకుడు గద్దర్, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు
(ప్రభాతవార్త-ఘట్‌కేసర్)

## ఘనంగా 6వ వారం జాతర ఉత్సవాలు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీ నల్లపోచమ్మ తల్లి ఆలయంలో జారత ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో ఏడు వారాల జాతర ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ప్రత గురువారం ఏడు వారాల పాటు నిర్వహించే జారత ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా, హైద్రాబాద్ ప్రాంతాల నుంచి, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తుల ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటూ ఉంటారు. 7 వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 6వ వారం జాతర ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి అమ్మవారి సన్నిదికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దుస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేకర్‌లు వేద మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### వినియోగదారులకు భద్రతను అందించడమే లక్ష్యం

శామీర్ పేట జూన్1,ప్రభాతవార్త : వినియోగదారులు తమ భద్రతపై నియంత్రణను పొందేందుకు వీలు కల్పించే వివిధ భద్రతా చర్యలు మరియు అంతర్నిర్మిత ఉత్పత్తి లక్షణాలపై అవగాహన కల్పించడానికి వాట్సప్ ఈ పేజిని సృష్టించింది.అలాగే మనం సరళంగా అమలు చేసేందుకు ఉపయోగించే తెర వెనుక సాంకేతికతపై మరింత సమాచారం నమ్మకమైన ప్రైవేట్ మరియు సురక్షితమైన సేవను ఇది అందిస్తుంది.ఇంగ్లీష్ మరియు 10 భారతీయ భాషలలో సెక్యూరిటీ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయి.ప్రజల భద్రత మరియు గోప్యతను మెరుగుపరచేందుకు కొత్త మరియు వినూత్న మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తోంది.

## ఘనంగా ఉరడమ్మ వగ్రహ ప్రతిష్టాపన

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామంలో ఉరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో గురువారం వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కొనసాగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు నారాయనఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, నారాయణఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్, పాల్గొన్నారు.

## 6 కోట్లతో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న డాంబర్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం నారాయఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరిశీలించారు. నారాయణఖేడ్ పట్టణంలోని పంచగామ కమాన్ నుంచి తుమ్మూర్, రాణాపూర్ గ్రామాల వరకు రోడ్డును నిర్మించేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. త్వరంగా నాణ్యవంగా రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే పలు గ్రామాల ప్రజలు తమ ప్రయాణాలను ప్రశాంతగా, క్షమంగా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, నారాయణ ఖేడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

### మెరుగైన పనితీరును అందించడమే లక్ష్యం

అగ్రగామి ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు అయిన అథర్ ఎనర్జీ,మరింత మంది ద్విచక్ర వాహన సవారీ దారులకు ఎంతగానో ఆశించబడిన పనితీరు – కేంద్రిత విద్యుత్ వాహన ప్రయాణాన్ని తీసుకువచ్చే ఒక కొత్త వేరియంట్ 450ఎస్ విడుదలను ప్రకటించింది.450 ఎస్ ఒక 3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో శక్తితో అత్యుత్తమ టెక్నాలజీని మరియు పనితీరును అందించడం కొనసాగిస్తుంది.

## తుమ్మూర్‌లో అభివృద్ధి పనుల నిర్మాణానికి శ్రీకారం

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో 23లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, 30 లక్షలతో (20లక్షలు ఎస్‌డిఎఫ్, 5లక్షలు సిడిపి, 5 లక్షలు ఈజిఎస్ నిధులతో) సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.ఎంపిపి అధ్యక్షులు జయశ్రీ మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ కోవర్టులతో జాగ్రత్తగా ఉండాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** ఎన్నికలు సమీస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కోవర్టులతో కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)అన్నారు. సిద్దిపేటలో అయన గురువారం విలేకరులతో మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరే నాయకులు, కార్యకర్తలను స్వాగతిస్తామన్నారు. పార్టీలో చేరే వారు పార్టీ పటిష్టత కోసం పని చేయాలన్నారు. కొంత మంది నాయకులు డీసీసీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను సంప్రదించకుండా నేరుగా గాంధీభవన్‌లో పార్టీలో చేరి పదవులను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారి ఇది మంచి పద్దతి కాదని అలాంటి నాయకుల పట్ల కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు లబ్ది చేయాలని చూస్తే ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, రాశాద్, మెరుగు రాజు, రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

### -అధికారులకు, ప్రజాప్రతినిధులతో ఎంపిడిఓ

**కంది, జూన్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 2వ తారీఖు నుంచి తెలంగాణ అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం త్రపి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ కె విశ్వప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కందిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 22వ తేదీ వరకు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను రోజుకో కార్యక్రమంతో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిపి సరళ, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, నాయకులు మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పుస్తెమెట్టెల బహుకరణ

**కోహెడ/తొగుట, జూన్ 1, ప్రభాతవార్త :** ఉప్పల ఫౌండేషన్ సహకారంతో నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేసినట్లు మాజీ సర్పంచ్ పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద వధువు లాస్య వివాహానిమిత్తం పుస్టెమట్టెలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గాడిపల్లి నర్సింహ్మారెడ్డి, బక్కోళ్ల హనుమంతరెడ్డి, చిప్ప నర్సింహులు, అంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో..** మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల దీప్తి తల్లిదండ్రులు గతంలో మరణించారు. గురువారం దీప్తి వివాహం సుందరగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో జరుగగా స్థానిక నాయకులు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి దీప్తి పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల 116, వధువరులకు నూతన వస్త్రాలు స్థానిక నాయకుల ద్వారా అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా దీప్త బంధువులు ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లకు దశాబ్ది ఉత్సవాలా ?

### అప్పుల రాష్ట్రంలో ఉత్సవాలు ఎలా ?..

### ఎన్నికల ప్రచారం కోసమే దశాబ్ది ఉత్సవాలు : రమణ


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రమణ

**చిన్నశంకరంపేట,మే1, ప్రభాతవార్త :** తొమ్మిదేళ్లకు ఎవరైన దశాబ్ధి ఉత్సవాలు జరుపుతారా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అప్పులు చేసి గ్రామాలలో చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా సర్పంచులను ఇబ్బందులు పెడుతూ, ఇప్పుడు ఉత్సవాల పేరుతో వేల కోట్ల రుపాయలను తగలబెడుతున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మంత్రులు వేల కోట్లలో ఆస్తులకు వేనకేసుకున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు ఉత్సవాలు చేయడంలో ఉన్న చిత్తశుద్ది ధాన్యం కొనుగోళ్లలో లేదని అన్నారు. విమర్శించారు.ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, ఇప్పుడు ఉత్సవాలు నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని దేశానికి చెప్పడానికే దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎవరూ కూడ తృప్తిగా లేరని అన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని ఈ సంభరాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజాగౌడ్, వెంకటేశ్, ఉదయ్‌కుమార్, రాజు, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాయితీ బస్ పాసులు

**పాపన్నపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని కుర్తివాడలో గురువారం దివ్యాంగులకు 50 శాతం రాయితీపై ఆర్టీసి బస్సు బస్ పాసులను పంపిణి చేశారు. డిపో మేనేజర్ రవిచందర్ అసిస్టెంట్ మేనేజర్ వీరబాబుల ఆదేశాల మేరకు దివ్యాంగులకు అందచేసినట్లు ఆర్టీసి సిబ్బంది ప్రభాకర్ బాబు సింగ్‌లు పేర్కొన్నారు.

## అనాధ ఆడబిడ్డ పెళ్లికి మంజులక్క ఆర్థిక సహాయం

**కోహెడ,జూన్1,ప్రభాతవార్త** మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల అమ్ములు తల్లితండ్రులు చిన్నతనంలోనే మరణించగా ఆమె వివాహానికి వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామస్థుల ద్వార తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గురువారం రోజున కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వారి వివాహానికి హాజరై ఆర్థిక సహాయంగా రూ 10వేలు అందజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు సహాయం అందించిన మంజులరెడ్డికి అమ్ములు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజులక్క సభ్యులు ఏగూరి రవిందర్‌రెడ్డి,అవినాష్‌గౌడ్,పొన్నాల అశోక్,సంగ శేఖర్,అజయ్, సాయి,రాజుతో పాటు గ్రామస్థులు చింతకింది సింగరయ్య,వేల్పుల భాస్కర్, వేల్పుల వెంకటయ్య,కాత లింగయ్య,కొండని సతీష్,బాబు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేసిన మంజులారెడ్డి

## మున్సిపల్ ఎన్నికలపై తాత్సారం ఎందుకు?

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు


సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌లకు వినతి పత్రం పంపుతున్న దృశ్యం

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేయడం ఎందుకని, ఎన్నికలు నిర్వహించకుండా దశాబ్ది ఉత్సవాలు ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలంగాణ ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. హైద్రాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్‌తో కలిసి సాంబశివరావు మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపల్ పాలకవర్గం కాల పరిమితి 2018 లోనే పూర్తయిందని గుర్తు చేశారు. జహీరాబాద్ పట్టణ శివారు గ్రామాలైన పస్తాపూర్, రంజోల్, చిన్న హైద్రాబాద్, హోతి, అల్లీపూర్ గ్రామాలను జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేశారని, తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దంటూ హోతి గ్రామ ప్రజలు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హోతి గ్రామాన్ని సైతం మున్సిపాలిటీలో కలుపుతూ ఎన్నికలు నిర్వహించాలని 27 జనవరి 2022న రాష్ట్ర ఎన్నికల కమీషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించినా నేటికి ఎన్నికలు నిర్వహించకుండా దశాబ్ది ఉత్సవాల నిర్వ హణకు ఆరాట పడటం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ అభివృద్దికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావులకు లేఖ పంపామని సాంబశి వరావు పేర్కొన్నారు.

## లింగాయత్ మహార్యాలీని జయప్రదం చేయాలి

### -రాష్ట్రీయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్


మహార్యాలీ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న లింగాయత్ బాధ్యుల దృశ్యం

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఈ నెల 4వ తారీఖున హైద్రాబాద్‌లోని ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో 70 సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే లింగాయత్ సమాజన మహార్యాలీని జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్రాయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్ అన్నారు. గురువారం పట్టణంలోని బసవ మండపంలో లింగాయత్ సమాజ్ నాయకులతో కలిసి మహార్యాలీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సంరద్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శంకర్ పాటిల్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమాజానికి అందించిన బోఉధనలు, ప్రవచనాలు అందరికి తెలియచేయాలన్న ఉద్దేశంతో మహార్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. లింగాయత్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను మహార్యాలీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయనున్నామన్నారు. జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశం కొరకు తెలంగాణ రాష్ట్రంలోని లింగాయత్‌లను ఓబిసిలుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరనున్నట్లు వివరంచారు. రాష్ట్రంలో లింగాయత్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో జనాభాకు అనుగుణంగా ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ లింగాయత్ సమాజన కార్యదర్శి రేకుళ్గి సుభాష్, నాయకులు బస్వరాజ్ మడపతి, పట్టణ అధ్యక్షులు డాక్టర్ శరణప్ప, నారాయణఖేడ్ అధ్యక్షులు నగేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో రాజు


పూజల్లో పాల్గొన్న రాజును సన్మానిస్తున్న ఆలయ కమిటి బాధ్యుల దృశ్యం

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆరూర్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ హరిహర బంధావన క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న పులిమామిడి రాజును ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయానికి పులిమామిడి రాజు 2 లక్షల రూపాయలతో పేయింటింగ్ పనులు చేయించారని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని భగవంతుడిని వేడుకున్నట్లు రాజు వివరించారు.బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన : ఎమ్మెల్యే రసమయి


క్రీడాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా స్థాయిలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో మండలానికి చెందిన జట్టు ద్వితీయ బహుమతి సాధించగా గురువారం ఎంపిడిఓ కార్యాలయ అవరణలో క్రీడాకారులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఎంతో మంది నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలో ప్రతిభకు మరింత పదును పెట్టేవిధంగా సిఎం కెసిఅర్ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, దుంబల మహేందర్‌రెడ్డి, లక్ష్మన్, ఎల శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, వంగల నరేష్, లింగాల వెంకటేష్, ఘనపురం తిరుపతి, ఇంచార్జి ఎంపిడిఓ అంజయ్య, ఎంపివో విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రైతుతో హరీష్‌రావు సరదాగా సంభాషణ

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** నారాయణరావుపేట మండల పరిధిలోని మాటిండ్ల గ్రామంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు విచ్చేసిన మంత్రి హరీష్‌రావు భోజనం సమయంలో అదే గ్రామానికి చెందిన కిషన్ అనే వ్యక్తితో కొద్ది సేపు చిట్ చాట్ చేశారు. నేను మంచిగా పని చేస్తున్నానా లేదా నాకెన్ని మార్కులు వేస్తావ్ కిషన్ అంటూ ఆత్మీయంగా పలకరించారు. గ్రామంలో ఇంకా ఏమైనా పనులు మిగిలిపోయయని..? జనం అడగంది నేను చేయంది ఏమైన ఉందా అని ప్రశ్నించగా అన్ని పనులు పూర్తి చేసినవు ఏమి మిగిలి పోలేదని కిషన్ బదులు ఇచ్చారు. ఎమ్మెల్యేగా పనులు చేస్తున్నాన లేదా ప్రజలు ఎమంటున్నారని ప్రశ్నించగా చక్కగా పని చేస్తున్నావని తెలిపారు. మాటిండ్లలో నాకు వందకు ఎంత మంది ఓట్లు వేస్తారని ప్రశ్నించగా వందకు వంద ఓట్లు నీకే వేస్తారని కిషన్ తెలుపగా పార్టీ శ్రేణులు, హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు.


రైతుతో చిట్ చాట్ చేస్తున్న మంత్రి హరీష్‌రావు


రుణుక ఎల్లమ్మ తల్లి ఆలయ గజస్థంభ స్థాపనలో పాల్గొన్న నాగేష్

## ఘనంగా గజస్థంభం ప్రతిష్టాపన పూజాలు

**సదాశివపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని మద్దికుంట గ్రామం లో గురువారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో గజస్థంభం ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆత్మకూరు నాగేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్త లు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జెండావిష్కరణ

**నర్సాపూర్, జూన్ 1.ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా నేడు జూన్ 2న శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను జెండావిష్కరణలతో ప్రారంభం కానుంది. ఈమేరకు శుక్రవారం ఉదయం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి చేతుల మీదుగా జెండావిష్కరణ చేయనున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్ర శేఖర్ తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జెండాల ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈజెండావిష్కరణ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## పుస్తె మెట్టెలను అందజేసిన రఘువీరారెడ్డి

**కొల్చారం, జూన్1 ప్రభాతవార్త:** ఇద్దరు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి గురువారం పుస్తె మెట్టెలను అందజేశారు. మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన బేగరి లింగయ్య, భూమమ్మ దంపతుల కుమార్తె నాగరాణి, కొల్చారం గ్రామానికి చెందిన మ్యాదరి కృష్ణ, సుశీల దంపతల కుమార్తె కల్పనల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కన్నయ్య, బూత్ అధ్యక్షులు సురేష్, సంతోష్, జిల్లా ఐటీ కోకన్వీనర్ భాస్కర్, పాల్వంచ కృష్ణాగౌడ్, మండల నాయకులు రమేష్, నాగరాజు, భిక్షపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, జూన్1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామరాంచ గ్రామంలో గౌడ కులస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ జమదగ్ని దేవాలయాన్ని నిర్మించారు. ఇందులో భాగంగా గత నాలుగు రోజుల నుండి భక్తులు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం రేణుక ఎలమ్మ జమదగ్ని విగ్రహ ప్రతిష్ట, కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, ప్రజలు ఆధ్యాత్మిక చింతనను అలవరుచుకోవాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

దామరాంచ గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 26 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, సర్పంచి విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, దుర్గారెడ్డి, శేక్‌రెడ్డి, దుర్గాగౌడ్, లక్ష్మాగౌడ్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, జూన్1 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌కు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశంలు గురువారం ఆయన నివాసంలో వితనిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా రంగ, ఉపాధ్యాయల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఎక్కువగా 1 నుండి 5వ తరగతి ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయన్నారు. ఐదు తరగతులకు ఎనిమిది సబ్జెక్టులు ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య కొఠారి కమీషన్ సూచనల మేరకు ఎలా అందుతుందన్నారు. ఉన్నత స్థాయిలో విద్యార్థులు రాణించాలంటే విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయుల ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య రాజాగౌడ్ నియామకం పట్ల హర్షం

**టేక్మాల్, జూన్ 1 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షునిగా అచ్చన్నపల్లి సూర్య రాజాగౌడ్‌ను నియమించడం పట్ల టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం టేక్మాల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నిర్ణయాలను స్వాగతిసున్నామన్నారు. అందరిని కలుపుకు పోయో ప్రతి కార్యకర్తలను, నాయకులను తాము ఆహ్వానిస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న సహకార సంఘ చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి, నాయకులు భాస్కర్, సిద్దయ్య, అవినాష్, సర్దార్, సాయిలు, మొగులయ్య, రమేష్, బసంత్‌రావు, కిషన్, మాణిక్యం,మాణయ్యలున్నారు.

## యువతికి పెళ్లి కానుకగా రూ.10111 విరాళం



పెళ్లి కూతూరు మెఘనకు విరాళం అందజేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి ,జ్యోతి దంపతులు

**నందిగామ జూన్1,ప్రభాతవార్త :**
ప్రజలే దేవుళ్లుగా..సమాజమే దేవాలయంగా భావిస్తూ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన శ్రీనివాస గూడ సర్పంచ్ చంద్రారెడ్డి సేవలను ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.నందిగామ మండలం శ్రీనివాసుల గూడ గ్రామపంచాయతీలోని కుమ్మరి బుచ్చయ్య కుమార్తె మెఘనకు పెళ్లి కానుకగా రూ.10,111 వేలు అందజేశారు.రాజకీయాల్లో ఇటు సర్పంచ్‌గా ,ప్రజాసేవకునిగా సమాజ వికాసానికి తోడ్పాటునందిస్తున్న చంద్రారెడ్డి సేవలను ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మండల నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 1,(ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణఈ కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ ఆద్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహాకారంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజురు చేయించినట్లు పెర్కొన్నారు. బోయలక్ష్మీకి రూ. 49వేలు, భరత్‌కుమార్‌గౌడ్‌కు రూ.20వేలు, షాయిన్‌బేగంకు రూ.40వేల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బాదితులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ డైరెక్టర్‌లు జబ్బార్, నారాయణ గౌడ్, నాయకులు కొండి యాదయ్య, వెంకటేష్, అక్రమ్, మాణెయ్య, ఇస్మాయిల్, యాదయ్య, రాములు, అజ్మీరి, అసీఫ్, మల్లేష్ పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి స్టేజ్ నాటకానికి విరాళం



**తలకొండపల్లి జూన్1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి స్టేజ్ నాటకం నిర్వహించారు.ఈ నాటకానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కళాకారులను ప్రోత్సహిస్తూ అంతరించిపోతున్న కళకు మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో తన ఐక్యత ఫౌండేషన్ ద్వారా కళాకారులకు 20వేల రూపాయలను అందజేశారు.ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ఐక్యత ఫౌండేషన్ సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి,గ్రామస్థులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**గౌతరెడ్డి విజయ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ...**
మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన చేస్తున్న కళకారులకు గ్రామానికి చెందిన గౌతరెడ్డి విజయకుమార్ రెడ్డి 10వేల రూపాయల విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ భజన మండలి సభ్యులు,సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు శ్రీధర్ అశోక్,మణికంత,చిలుకుల వెంకటేష్,బాలకృష్ణ,భద్రమోని అశోక్,సంజీవ,ఇంద్రకంటి తిరుపతి,పాషా,వెంకటరెడ్డి,పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూన్1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన తోట అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం స్థానిక వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా అంజయ్య మృతి విషయం తెలుసుకున్న రెడ్డి సేవ సమితి ఉపాధ్యక్షుడు గాదె రేణు రెడ్డి అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి 3వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలస్వామి,మాజీ సర్పంచ్ దుబ్బ మైసయ్య,మట్ట అంజయ్య,పరమేష్, మాల జీవ,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,రాజేందర్, మచ్చేందర్,గురువయ్య,పవన్,కోల అశోక్,మల్లేశ్,మహేందర్,పాండు,ఉప సర్పంచ్ బాలస్వామి,గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సొప్పరి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు మట్ట అంజయ్య,ఏదుల మచ్చేందర్, జక్కుల మల్లేష్,దానియేలు,రాజేందర్,రాజ్‌కిరణ్,తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

**కీసర,జూన్1,ప్రభాతవార్త:**
కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు.ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికి కంటి చూపు సమస్యలు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కంటి వెలుగు కేంద్రానికి రోజుకు 100 మందికి పైగా పరీక్షలు చేయించుకుంటున్నారు.18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పరీక్షలకు అర్హులని తెలిపారు.కంటి వెలుగు కేంద్రంకు వచ్చే వాళ్ల ఆధార్‌కార్డు జిరాక్స్ తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు



మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో కంటి వెలుగును పరిశీలిస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

# రావిర్యాల పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

**- హాజరైన విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, జూన్ 1, (ప్రభాతవార్త) :**
తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టే రావిర్యాల పెద్ద చెరువు సుందరీకరణ పనులకు గురువారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ర్యావిరాలలో 2వ వార్డులో ఎల్లమ్మ గుడి దగ్గర 60 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను సహితం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని చెరువుల అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా గొలుసుకట్టు చెరువులను సుందరీకరిస్తున్నట్లు తెలిపారు. చెరువుల వద్ద చిన్న పెద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరాటానికి, పిల్లలు ఆడుకోవటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా పోటీ పరీక్షల అభ్యర్థులు కసరత్తులు చేసుకోవటానికి కూడా ఇప్పటికే ప్రారంభించిన చందనం చెరువు అందుబాటులోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పట్టణ ప్రగతిలో భాగంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సమీకృతా మార్కెట్లు కూడా త్వరితగతిన పనులు పూరిత చేసుకొని అందుబాటులోకి తీసుకురావాటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.



చెరువు పనులకు శంకుస్థాపన మంత్రి

## వైఎస్ షర్మిలమ్మతో కలిసి గన్ పార్క్ వద్ద నివాళులర్పించిన షాద్‌నగర్ నేతలు



గన్ పార్క్ వద్ద వైఎస్ షర్మిలమ్మతో మాట్లాడుతున్న ఎం.డి.ఇబ్రహీం, తదితరులు

**షాద్‌నగర్, జూన్ 1, (ప్రభాతవార్త) :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ, పార్టీ నాయకులతో కలిసి అమర వీరులకు ఘనంగా నివాళులర్పించామని షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం తెలిపారు. గురువారం గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి ఘన నివాళులర్పించడానికి వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా ఎన్నో పోరాటాలు చేసి ప్రాణాలను అర్పించిన అమరవీరులను ఎన్నటికీ మర్చిపోవద్దని, ప్రతి ఒక్కరు అమరవీరులను నిత్యం స్మరించుకోవాలని ఆయన అన్నారు. అమరవీరుల ఆశసాధన కోసం మన మందరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు ఈదులపల్లి నర్సింహ్మా, కొందుర్గు మండల అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుదర్శన్, నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేద్దాం : ప్రధానోపాధ్యాయుడు నర్సింహ

**యాచారం, జూన్ 1 ప్రభాతవార్త**
ఈ నెల 3 నుండి 17వ తేదీ వరకు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బొల్లిగుట్ట తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సల్వాల నర్సింహ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ఎస్ఎంసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టనున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల నుండి పాఠశాల విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించాలని, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కూడా బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టినందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగిందన్నారు. బడి బాట కార్యక్రమంలో గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ భాస్కర్, వైస్ చైర్మన్ సభావర్త్ రమేష్, వార్డు సభ్యులు గోపాల్‌నాయక్ బుచ్చమ్మ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, అంగన్‌వాడీ టీచర్ లీలావతి, గ్రామస్తులు దేశ్యనాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.



ఎస్ఎంసి సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు సల్వాల నర్సింహ

# ఆట మొదలైంది ..

**-ఆడడం తెలుసు .. ఆడించడం తెలుసు**
**-పిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎమ్మెల్సీ తనయుడు రినీశ్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ సునితామహేందర్‌రెడ్డి తనయుడు రినీశ్‌రెడ్డి

**యాలాల జూన్ 1,ప్రభాతవార్త :**
ఆట మెదలైంది... ఆడడం తెలుసు .... ఆడించడం తెలుసు అని మాజీ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తనయుడు రినీశ్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలు యాలాల మండలంలో రాజకీయంగా దుమారం లేపాయి.గురువారం యాలాల మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో పిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు.ఈ టోర్నమెంటుకు రినీశ్‌రెడ్డి ముఖ్యఅథితిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడిన మాటలు చర్చనీయాంశంగా మారాయి.గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే క్రీడల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వారేనని,భారత క్రికెట్ టీం మాజీ క్యాప్టెన్ ఎంఎస్ ధోనిని ఉదాహారించారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత,విదార్థుల్లో అపారమైన క్రీడా నైపుణ్యం ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక పోవడంతో వారి క్రీఢా నైపుణ్యాలు మరుగునపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రీఢల పట్ల ఆసక్తిని పెంచేందుకే పిఎంఆర్ తరుపున ప్రతియోటా మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంటులను నిర్వహిస్తున్నట్లు రినీశ్‌రెడ్డి చెప్పుకొచ్చారు.అయితే క్రీడల గురించి మాట్లాడుతూనే రినీశ్ చేసిని కొన్ని వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఆట మొదలైంది..ఆడడం తెలిసూ...ఆడించడం తెలుసు ..అనే వ్యాఖ్యలు రాజకీయంగా తమ ప్రత్యర్థులను దృష్టిలో ఉంచుకొని చేసిన వ్యాఖ్యలా? లేక మామూలుగానే అలా మాట్లాడారా? అనే చర్చ జరుగుతోంది.ఏది ఏమైనా ఈ వ్యాఖ్యలు ప్రత్యర్థులకు పరోక్షంగా వార్నింగ్ ఇవ్వనున్నట్లు భావిస్తున్న ఎమ్మెల్సీ వర్గీయుల్లో జోష్‌ను నింపి బూస్ట్ ఇచ్చినట్లయ్యింది.అనంతరం రినీశ్‌రెడ్డి పోటీల్లో పాల్గొనే జట్టు సభ్యులతో కరచాలనం చేసి టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు.

### పదివేల మందితో టోర్నమెంటు ముగింపు కార్యక్రమం : మాజీ ఎంపిపి కరణం పురుషోత్తంరావు

గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న క్రీఢా ప్రతిభను వెలికి తీసేందుకు పిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు హర్షనీయమని యాలాల మాజీ ఎంపిపి కరణం పురుషోత్తంరావు పేర్కొన్నారు.ఆటల పోటీల్లో గెలుపు ఓటములు సహజమేనని,ప్రతి ఒక్కరూ క్రీఢా స్పూర్తితో ఆడాలని కరణం సూచించారు.పిఎంఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని భారిగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పురుషోత్తంరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పిఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లను నిర్వహిస్తున్న క్రమంలో ముగింపు కార్యక్రమాన్ని తాండూరు పట్టణంలో రితీశ్‌రెడ్డి ఆద్వర్యంలో సుమారు 10 వేల మంది యువతతో భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.అనంతరం వేదిక వద్ద టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతుల ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యమంలో యాలాల మాజీ జడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్,నిర్వాహకులు సిద్రాల శ్యాంప్రసాద్,ప్రసాద్,నాయకులు రాఘవపూర్ వెంకటయ్య,రవిగౌడు, రహూఫ్, వడ్డెరాములు,గోరేపల్లి రవీందర్‌గౌడు,వడ్డెరాములు,విశ్వనాథ్‌పూర్ సర్పంచు, మండల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట

**-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి**



దేవరయాంజాల్‌లోని సేవాలాల్ మల్లన్న తండాలో శ్రీసంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 1, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో సేవాలాల్ మల్లన్న తండాలో నిర్మించిన శ్రీసంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. గురువారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లోని సేవాలాల్ మల్లన్న తండాలో నిర్మించిన ఆలయంలో శ్రీసంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్, శ్రీజగదాంబ దుర్గాదేవి రామ్ రామ్ మహారాజ్ ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగ మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విగ్రహా ప్రతిష్టల సందర్భంగ జరిగిన పూజలో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆలయల అభివృద్దిలో తాము ఎల్లపుడు ముందు ఉంటానని మంత్రి మల్లారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఎంఆర్‌పిఎస్ కళామండలి జాతీయ అధ్యక్షులు ఎన్.వై.అశోక్, నాయకులు పులిసింగ్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## అభాగ్యులకు వెలుగు పంచుదాం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్**

**కొత్తూర్, జూన్ 1, ప్రభాతవార్త :**
8వ వార్డులోని జిల్లా పరిషత్ పాఠశాలలో మొదలైన కంటి వెలుగు శిబిరం అంధత్వ నివారణకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు విజయవంతంగా కొనసాగుతుందని మున్సి పల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ తెలిపారు. 8వ వార్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించారు. శిబిరాలకు రాలేని వృద్దులను వికలాంగులను తరలించి అభాగ్యుల జీవితాల్లో వెలుగులు పంచాలని యువతను కోరారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఇన్స్పెక్టర్ బాల్‌రాజ్, పాఠశాల హెచ్ఎం భాగ్యమ్మ, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,జయమ్మజనార్ధన్‌చారి, చంద్రకళరాజేందర్‌గౌడ్, ప్రసన్నలతయాదయ్య, డాక్టర్ హరికిషన్, సిటీ కేబుల్ వెంకటేష్, శ్రవణ్‌కుమార్‌యాదవ్, రాఘవేందర్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌చారి, ప్రవీణ్, లక్ష్మయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## నందిగామలో జెండా దిమ్మె ఏర్పాటుపై రగడ

**-ఇరుపార్టీల నేతల మధ్య నెలకొన్న వివాదం**



అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా దిమ్మె ఏర్పాటుపై తలెత్తిన వివాదంలో ఇరుపార్టీల నాయకుల దృశ్యం

**నందిగామ జూన్1,ప్రభాతవార్త :**
రెండు పార్టీల జెండా దిమ్మెల ఏర్పాటుపై ఇరువర్గాల మధ్య తలెత్తిన వివాదం చిలికి చినికి గాలి వానలా మారింది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాత్రి అంబేద్కర్ విగ్రహాం వద్ద పార్టీ జెండా దిమ్మెను నిర్మిస్తుండగా బిఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు.మహానీయుల విగ్రహాలను నెలకొల్పడానికి యువజన సంఘాల వారు ముందుకోస్తున్నారు.మీరు జెండా దిమ్మె ఏర్పాటు చేస్తే స్థలం సరిపోదు,ఇప్పుడున్న బిఆర్ఎస్ జెండా దిమ్మె పక్కన నిర్మించమని సూచించారు.వీరి వాదనను ససేమిరా ఒప్పుకొని కాంగ్రెస్ నాయకులు జెండా దిమ్మెను ఏర్పాటు చేశారు.దీంతో ఇరువర్గీయుల మధ్య మాట మాట పెరిగి వివాదం తలెత్తి ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది.దిమ్మె జరుపుతే బాగుంటుందని కొందరు,జరుపే ప్రసక్తే లేదు.తగ్గేదేలేదని కాంగ్రెస్ నాయకులు భీష్మించారు.ఈ వ్యవహారమై సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ప్రతి స్పందిస్తూ మేం ప్రజాసేవకు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.అంబేద్కర్ విగ్రహం ఇరువైపులా మహానియుల విగ్రహాలు నెలకొల్పుదామని గ్రామంలోని యువజన సంఘాల కొరిక మేరకు మేం బిఆర్ఎస్ జెండా దిమ్మెను క్రిందికి ఏర్పాటు చేశామన్నారు.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికి ఆమోదయోగ్యంగా నడుచుకుంటే మంచిదన్నారు.మనం చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారనే విషయాన్ని మరిచిపోవద్దని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**కీసర,జూన్1,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగారం పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2వ తేదీ నుండి ప్రారంభమై 22వ తేదీ వరకు 21 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని గత 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ ఉత్సవాలలో నాగారం,రాంపల్లి గ్రామాల ప్రజలు,ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,ఇంఛార్జి కమీషనర్ చంద్రశేఖర్,కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్,గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మి,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,కౌకుట్ల అనంతరెడ్డి,గూడూరు సబిత అంజనేయులుగౌడ్,కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,కొట్టె దివ్య దయాకర్,ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి,బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,బుదనాపురం శ్రీనివాస్,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర,కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్,స్వప్న,ఆదం షఫిక్,ఎండి రఫియా తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జునస్వామి ఆలయ నిర్మాణానికి జావేద్ విరాళం



ఆర్థిక విరాళం అందజేస్తున్న జావేద్

**యాచారం, జూన్ 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నజ్దిక్ సి ంగారం గ్రామానికి చెందిన ఎండి జావేద్ మల్లిఖార్జునస్వామి దేవాలయ నిర్మాణం కోసం రూ. 15 వేలు ఆర్థిక విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనుల కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధి సాంస్కృతి సంప్రదాయాలను పె ంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కడారి రాజు, జంగయ్య, శ్రీశైలం, మచ్చ రాములు, నక్క పారేశా, ఈశ్వర్, వెంకటేశం, చిత్తారి తదితరులు పాల్గొన్నారు.

## ఎయంసి వైస్ చైర్మన్‌గా కృష్ణ

**బషీరాబాద్,జూన్ 01,ప్రభాతవార్త:** బషీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మంతట్టి కృష్ణను నియమించినట్లు ఆయన తెలిపారు.తనపై నమ్మకంతో తనకు వైస్ చైర్మన్ బాధ్యతలు అప్పగించినందుకు తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకోసం తనవంతు కృషిచేస్తానని అన్నారు.

## ఆలయ ప్రాకారాలపై రంగు జల్లిన దుండగులు



ఆలయ ప్రాకారాలపై రంగు జల్లిన దృశ్యం

**కొత్తూర్, జూన్ 1, ప్రభాతవార్త :**
దుర్గామాత ఆలయంపై గుర్తుతెలియని దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. కొత్తూర్ పురపాలిక పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో గల కాలనీలో దుర్గామా త ఆలయం నిర్మాణం రూపుదిద్దుకుంటుంది. స్థానిక కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ రూ.15లక్షలతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దాదాపు 90శాతం ఆలయ నిర్మాణం పూర్తయింది. ఆలయ ప్రాకారాలను పూర్తిస్థాయిలో రంగులద్దారు. త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఆలయం ప్రాకారాలపై రాత్రి గుర్తుతెలియని దుండగులు ఇతర రంగులు జల్లారు. దీంతో కష్టపడి వేసిన కళాత్మక చిత్రాలు కళాహీనంగా మారాయి. దీనిపై కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. దుండుగులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒగుర్తు తెలియని వృద్దుడు మృతిచెందిన సంఘటన ఘట్‌కే సర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మే 26న ఉదయం 9 గంటలకు గుర్తుతెలియని వ్యక్తి అవు షాపూర్‌లో జాతీయరహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా అంబులెన్సులో గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మధ్యాహ్నం 1 గంట కు వృద్దుడు మృతిచెందాడు. ఈమేరకు మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వ హించిన అనంతరం శవాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని తెలి పారు. మృతుని సమాచారం తెలిసిన వారు ఘట్‌కేసర్ ఎస్ఐలు అశోక్ 87125 80 132, ధనంజయ 8712580118లకు సంప్రదించాలని సూచించారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**
**- ప్రాచీన గుడులకు ఆధునికతతో అభివృద్ధి... భక్తులకు సకల సౌకర్యాలు...**



ఆలయాలకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తున్న మంత్రి



పురాతన ఆలయంలో పూజలు చేస్తున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్, జూన్ 1, (ప్రభాతవార్త) :** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బ్రహ్మణుల సంక్షేమానికే పెద్దపీట, మహేశ్వరం నియోజకవర్గం పురాతన దేవాలయాలకు మహర్ధశ రెండు విడుతలుగా మంజూరు అయిన సుమారు 8 కోట్ల నిధులతో అభివృద్ధి. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జన్నాయిగూడ శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా చేపట్టవలసిన పనులను గురువారం నాడు మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గ అతి పురాతనమైన ఆలయాలకు మహర్ధశ పట్టనుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంలోని శివగంగా దేవాలయం, తుక్కుగూడ మున్సిపాలిటీ ఫాబ్ సీటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఆర్‌కెపురం డివిజన్‌లోని ఖిలా మైసమ్మ దేవాలయానికి, బాలాపూర్‌లో గల వేణు గోపాలస్వామి మందిరానికి, జిల్లెలగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి గుడులకు కోటి రూపాయల చొప్పున మంజూరు అయిన విషయం తెలిసిందే. అదేవిధంగా గట్‌పల్లి శ్రీ వీరంజనేయ స్వామి మందిరానికి కోటి రూపాయలు, ఉప్పుగడ్డ తండా శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడికి కోటి రూపాయల చొప్పున నిధులు విడుదల అయ్యాయి. ఆయా దేవాలయాలలో మౌళిక సదుపాయాల కల్పనకు, భక్తుల సౌకర్యాలకు ఈ నిదులు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా యాదాద్రి టెంపుల్‌ను పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు.. నియోజకవర్గంలోని అతి పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి కోరిన వెంటనే నిదులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గంలోని 8 ప్రాచీన దేవాలయాల్లో కోట్ల రూపాయల నిధులతో మౌళిక సదుపాయాల కల్పన, ఇతర పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు, కులాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రహ్మణులకు అనేక వరాలు ఇచ్చారన్నారు.

## నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం



మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జూన్1, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సాదారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 41 లక్షలతో 20 వార్డులలో వివిద అభివృద్ధి పనులకు, శానిటేషన్ విభాగం ద్వారా 20 వార్డులలో నిర్వహించు పారిశుధ్య కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందన్నారు. 40 లక్షల రూపాయలతో మున్సిపల్ వాహనముల నిర్వహణ, ఆఫీసు నిర్వహణకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. 2023=24 సంవత్సరానికి అవుట్ సోర్సింగ్ సిబ్బంది యొక్క జీత భత్యాలకు 4 కోట్ల 80 లక్షల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, ఇంఛార్జి కమీషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, గోక కళావతి, బుదవరం తురువెంగళ లక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, గూడూరు సబిత అంజనేయులుగౌడ్, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, రేణుక మోకు జగన్‌మోహన్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ మెంబర్లు అశోక్‌గౌడ్, స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారుర్ జూన్1, ప్రభాతవార్త :** ధారుర్ మండల కేంద్రంలోని సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి గ్రామ నాభిశిల (బొడ్రాయి) ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవలలో వికారాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొని ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం శుభసూచకం అన్నారు. గ్రామంలోని రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఇండ్లపై నుంచి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించాలి



గౌడవెల్లిలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త ః** ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ గౌడవెల్లి గ్రామ ప్రజలు ఆ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి క్రాంతిలకు గురువారం వినితి పత్రం అందజేశారు. ఇండ్లపై నుండి విద్యుత్ వైర్లు, హైటెన్షన్ వైర్ల వెళ్లడంతో ఇబ్బందికరంగా మారిందని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని పరిస్థితి నెలకొందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వైర్ల వల్ల ఇంటిపైకి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వెర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షుడు ఈగపతి, నాయకులు రవీందర్‌గౌడ్, శివ, శ్రీను, సూరయ్య, దేవేందర్, యాదగిరి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**-బిఆర్‌ఎస్ యువనాయకుడు పట్నం రినీష్‌రెడ్డి**



బ్యాటింగ్ చేస్తున్న పట్నం రినీష్‌రెడ్డి

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని బిఆర్‌ఎస్ యువనాయకుడు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి తనయుడు పట్నం రినీష్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన పట్నం క్రికెట్ టోర్నమెంటును పట్నం రినీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నం రినీష్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలు స్నేహసంబంధాలను బలపరుస్తాయని అన్నారు. గ్రామాలలోని క్రీడాకారులను గుర్తించేందుకే పట్నం క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని అన్నారు. క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనెందుకు 40 టీములు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిప చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు, యువనాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, మంబాపూర్ యంపిటిసి యాలటి శ్రీనివాస్, ఇందూరు మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ యంపిటిసి కుర్వ బాల్‌రాజ్, కోటపల్లి బందెన్న, కందనెల్లి సర్వేశ్వర్‌రెడ్డి, మహేందర్ అన్న యువసేన అధ్యక్షుడు యండి.అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బైక్ ఢీ

**-పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు**

**ధారుర్ జూన్1, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ధారుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ధారుర్ వైపు వస్తున్న కారు పంచాయతీ కార్యదర్శి అంజి నాయక్ బైక్‌ను ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు బైక్‌పై ప్రయాణిస్తున్న పంచాయతీ కార్యదర్శిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## మారెపల్లిలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్థంబము ప్రతిష్టాపనలో పాల్గొన్న గ్రామస్థులు

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మారెపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యాక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్టాపనను పురస్కరించుకొని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గత మూడు రోజుల నుంచి ఆయా గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. వేదబ్రహ్మణుల మంత్రోశ్చరణలతో ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యాక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతిష్టాపన సమయంలో రామలక్ష్మణ జానకి జైబోలో హనుమాన్‌కీ అనే నినాదాలు చేశారు. ఇట్టి కార్యాక్రమానికి గ్రామస్థులే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు ధ్వజస్థంభ ప్రతిష్టాపనను కన్నులారా వీక్షించారు. అనంతరం అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు. ధ్వజస్థంభ ప్రతిష్టాపనకు బందువుల రాకతో మారెపల్లిలో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యాక్రమంలో కొమ్ము గోపాల్‌రెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, సి.జితేందర్‌రెడ్డి, బసిరెడ్డి, హరిసూధన్‌రెడ్డి, మధుసు ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కేశవరెడ్డి, వీరారెడ్డి, జమాల్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ఉపా ధ్యాక్షుడు యం.రమేష్ మహరాజ్, ఎమ్మెల్యే తండ్రి పి.విఠల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మండల బిఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డిలకు ఘనంగా సన్మానించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన రాష్ట హోం మంత్రి



మామిడిపల్లిలో సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న రాష్ట్రం హోం శాఖ మంత్రి మహమూద్ ఆలీ

**నందిగామ జూన్1, ప్రభాతవార్త :** నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీరాముల వారి దేవాలయం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌తో కలిసి రాష్ట్ర హోంశాఖ మాత్యులు మహమూద్ ఆలీ ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులకు కోటి యాభై లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్, చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్, మాజీ చైర్మన్ ఎం.విఠల్, ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, శ్రీనివాసులు గూడ సర్పంచ్ చంద్రారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి బెగ్, శ్రీధర్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**దశాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు**

**పెద్దేముల్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటినుంచి నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలకు ప్రభుత్వ, పంచాయతీ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్, రైతు వేదికలు, పంచాయతీ కార్యలయాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల, పోలీస్ స్టేషన్, ఐకేపి తదితర కార్యాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం గుర్తించుకునేలా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కార్యచరణను రూపొందించారు.

**దశాబ్ది ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలి**
**- చంద్రారెడ్డి పిలుపు**

**శంషాబాద్ జూన్1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణ పదేళ్ల పాలనలో కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని గడపగడపకు వివరించాలని శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శంషాబాద్ మండలంలో జరిగిన ప్రతి అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేసేలా కార్యచరణ చేపట్టాలని నాయకులకు సూచించారు. షాదీ ముబారాక్, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, పల్లె పట్టణ ప్రగతి కింద జరిగిన అభివృద్ధి పనులను ఫ్లెక్సిల రూపంలో పొందుపరిచి ఆయా గ్రామాల పట్టణాల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి చదువుకోవాలని లక్ష్యంతో మన ఊరు -మనబడి కార్యక్రమం చేపట్టినట్లు రేపటి నుంచి ప్రారంభం కానున్న మన ఊరు -మనబడి కార్యక్రమాలను విజయవంతం చేయాలని చంద్రారెడ్డి కోరారు. రాష్ట్రంలో ప్రతి మండల కేంద్రానికి మంజూరైన జూనియర్ కళాశాలలు, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన, మండల, పట్టణ కేంద్రాల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించి దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. 20 రోజుల పాటు జరగనున్న ఉత్సవాలలో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి గడపకు వివరించి మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించేలా నాయకులు, ప్రతి కార్యకర్త కృషి చేయాలని చంద్రారెడ్డి అన్నారు.

## మంత్రిని విమర్శించే స్థాయి నీది కాదు వీర్లపల్లి

**- వీర్లపల్లి శంకర్ యవ్వారంపై భగ్గుమన్న గౌడన్నలు**
**- కుల వృత్తులను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం**
**- షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం**



వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న గౌడన్నలు

**షాద్‌నగర్, జూన్ 1, (ప్రభాతవార్త) :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్థాయిని మర్చి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను విమర్శించే స్థాయి నీకు లేదు వీర్లపల్లి శంకర్ అంటూ షాద్‌నగర్ గౌడ సంఘం నాయకులు వీర్లపల్లి యవ్వారంపై విరుచుకుపడ్డారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను మాట్లాడిన తీరుపై బుధవారం వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడే సమయంలో చేసిన కొన్ని వ్యాఖ్యాలపై షాద్‌నగర్ గౌడ సంఘం నాయకులు వ్యతిరేకిస్తు గురువారం షాద్‌నగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొని షాద్‌నగర్ నడిబొడ్డున వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పై అనుచిత వ్యాఖ్యాలు చేస్తూ కల్లు తాగిన కోతిలా చిందులు వేస్తున్నాడంటూ విమర్శించారని గౌడ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌడ కులస్తులకు ముఖ్యమైన కల్లు వృతిని అవమానించే విధంగా మంత్రిని కోతితో, కల్లుతో పోల్చుతూ మాట్లాడటం భావ్యం కాదని వారు మండి పడ్డారు. వీర్లపల్లి శంకర్ తన స్థాయిని మరిచి కుసంస్కారానికి నిదర్శనంగా నిలుస్తున్నాడని వారు దుయ్యబట్టారు. గౌడన్నలను విమర్శించిన వీర్లపల్లి శంకర్‌కు వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. రాజకీయ విమర్శలు చేసుకోవచ్చు కాని, కులాలను, కులవృత్తులను అవమానపరిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. వీర్లపల్లి యవ్వారం కోతికి కొబ్బరి చిప్ప దొరికిట్లు అయ్యిందని, నోటికి ఎంత వసేనత అంత మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వెంటనే క్షేమాపణలు చెప్పకపోతే గౌడల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మంత్రి ఆస్తుల గురించి మాట్లాడిన వీర్లపల్లి శంకర్ మొదట ఏ స్థాయిలో ఉన్నాడో ఓ సారి గుర్తుంచుకోవాలని, ఎవరు ఎలా సంపాదించారో ప్రజలకు అందరికీ తెలుసని అన్యాయంగా మాట్లాడితే సహించేది లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శివరాములుగౌడ్, వన్నాడ ప్రకాష్‌గౌడ్, నాయకులు కట్ట వెంకటేష్‌గౌడ్, ఆశన్నగౌడ్, రజనీకాంత్‌గౌడ్, సర్పంచి రాములుగౌడ్, నక్కల వెంకటేష్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలంగౌడ్, కంది రఘు, నర్సింములు గౌడ్, కుమార్‌గౌడ్, హరికృష్ణగౌడ్, రంగయ్యగౌడ్, యాదయ్య గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**-క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిచే పతాకావిష్కరణ**

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వ్యక్తిగత సహయకులు శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి చేతులమీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అంతకుముందు నియోజకవర్గ పరిధిలో అమరవీరులకు నివాళులర్పిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారిచే దశాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రజాప్రతినిధుల అద్వర్యంలో పతాక వందనం, దశాబ్ది ఉత్సవ సందేశం ఉంటుందన్నారు. జూన్ 3న తెలంగాణా రైతు దినోత్సవం రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలు, రైతులతో సహపంక్తి భోజనాలు ఉంటాయన్నారు. పూజ్ 4న పోలీసు శాఖ వారిచే సురక్షా నోత్సవం, సంభందిత కార్యక్రమాలు, జూన్ 5న తెలంగాణా విద్యుత్ విజయోత్సవం, విద్యుత్ రంటంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6న తెలంగాణా పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవంపై సభలు, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న తెలంగాణా సంక్షేమ సంబురాలు, 10న తెలంగాణా సుపరిపాలనా దినోత్సవం, 11న తెలంగాణా సాహిత్య దినోత్సవం కవి సమ్మేళనాలు, 12న పోలీసు శాఖ అద్వర్యంలో తెలంగాణా రన్, 13న తెలంగాణా మహిళా సంక్షేమ దినోత్సవం, మహిళా ఉద్యోగులకు సన్మానాలు, 14న తెలంగాణా వైద్య, ఆరోగ్య నోత్సవం, 15న తెలంగాణా పల్లె ప్రగతి నత్సవం, 16న తెలంగాణా పట్టణ ప్రగతి నోత్సవం, 17న తెలంగాణా గిరిజనోత్సవం, 18న తెలంగాణా మంచినీళ్ల పండుగ, 19న తెలంగాణా హరితోత్సవం, 20న తెలంగాణా విద్యానోత్సవం, 21న తెలంగాణా అధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ తెలంగాణా వ్యాప్తంగా పల్లె పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతావిష్కరణః** తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్దానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శు క్రవారం ఉదయం 9గంటలకు జాతీయ పతావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ బుచ్చయ్య తెలిపారు. రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ జరుపుకునేందుకు నిర్ణయించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయమే

**-ఏం విజయాలు సాధించారని దశాబ్ది వేడుకలు**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త** బీఆర్ఎస్ ప్రభుత్వ 9ఏళ్ళ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని, ప్రజలను మభ్యపెడుతు 2 సార్లు అధికారాన్ని చేజిక్కించుకున్న సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి అధికార దాహంతో తెలంగాణా రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణా సెంటిమెంట్‌ను తెరపైకి తీసుకువస్తున్నాడని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన స్దానిక పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతు తెలంగాణా ఏర్పాటు సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణాను ప్రస్తుతం అప్పుల తెలంగాణాగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. 9 ఏళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఏం విజయాలు సాధించారని రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చేస్తారని ద్వజమెత్తారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పారని, అంతేగాక దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ప్రకటించి మాట తప్పారని విమర్శించారు. మరోపక్క రైతు రుణమాఫీ, డబుల్‌బెడ్ రూం ఇళ్ళ పథకం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడా ప్రభుత్వ భూములను కొల్లగొడుతు ధనార్జనేధ్యేయంగా బీఆర్ఎస్ పాలన కొనసాగుతున్నదని ఆరోపించారు. ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతుండడంతోనే ఎలాగైనా మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే కుట్రలతోనే రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు తెరలేపిందన్నారు. ఎన్ని జిమ్మికుక్కలు చేసినా ఈ సారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. సమావేశంలో టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్, కొడంగల్ నయ్యూం, అనంద్‌రెడ్డి, సోమశేఖర్, దాము, రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**యాచారం, జూన్ 1 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి కృతజ్ఞతా భావంతో నేడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ తెలిపారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిజాం కళాశాల నుండి ప్రారంభం కానున్న భారీ ర్యాలీ ప్రదర్శనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలనా న్నరు. ఈ సందర్భంగా సోనియాగాంధీకి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గులాం అక్బర్, వరికుప్పల సుధాకర్, గౌరారం వెంకట్‌రెడ్డి, మోటె శ్రీశైలం, పాండురంగారెడ్డి, బెత జంగయ్య, కోరే జగదీష్‌రావు, చీర శేఖర్, తాండ్ర మహేష్, జంగారెడ్డి, బన్నె జంగయ్య, పాశ్చ జంగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ

## విద్యా అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**-తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీనివాస్**

**కొడంగల్, జూన్ 1ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర అవిర్బా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 4న తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్వర్యంలో నిర్వహించనున్న విద్యా అవగాహన సదస్సును సది ్వనియోగం చేసుకోవాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతు తెలంగాణా అవిర్బావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక అద్వర్యంలో 4న ఆదివారం స్దానిక కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో విద్యా అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణా బీసీ కమీషన్ మెంబర్ ఎస్.శుభప్రద పటేల్ హజరుకానున్నారని తెలిపారు. అలాగే పాలమూరు యూనివర్శిటీల ప్రొఫెసర్స్ డాక్టర్.పి.శివకుమార్‌సింగ్, డాక్టర్ ఉదయభానులచేత అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో విద్యార్థుల బంగారు భవిషయత్తు కోసం దిశా నిర్దేశాన్ని అందించే మోటివేషన్ క్లాస్ ఉంటుందన్నారు. అంతేగాక సదస్సులో 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభతో పాటు ఉద్యమకారులకు సన్మాన సభ ఉంటుందన్నారు. ఇందుకుగాను 10వ తరగతి, ఇంటర్ అపై తరగతుల విద్యార్థులు, ఉద్యమకారులు, స్వేరో సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, బీసీ, గిరిజన, మైనార్టీ, యువజన సఘాలు, మేధావులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.